## ఇంతకీ, అతడు ఆఫీసరు !

# గుమాస్తాలు గులాములు!

• సో. రామచంద్ర అగస్త్య •

పొన్నకాయలాగ నిగనిగలాడే గుండు. గుండుకుమధ్యగా వెనకభాగాన్ని ఎడారిలో ఒయాసిజులాగ ఓ గుప్పెడు పిలక, సమాంతరంగా ఉన్న మూడు విభూతిరేకలూ, వాటి మధ్యగా చంద్రవంక ఆకృతిలోఉన్న గంధపు బొట్టూ, ఎల్లప్పుడూ ఏదో ఒకటి నములుతూ ఉన్న నోరూ, నిద్రపోతూఉన్నట్లుగా పైకి కనబడుతూఉన్నా అసలు ఏదో విషయమై సదా ఆలోచిస్తూ ఉండేటటువంటి కళ్ళూ, కూర్చున్న చోటునుండి కదలకుండా ఏం ప్రయాసపడకుండా కాలంగడుపుతూ ఉండడంవల్ల అనవసరంగా పెరుగుతూ ముందుకుతోసుకువచ్చిన బొజ్జా. ఇవీ మా ఆఫీసరుని చూడగానే ఏ వ్యక్తికైనా తఫీమని కనబడే ఆకారవిశేషాలు.

ఎవరితోటీగాని చప్పున మనసిచ్చి మాట్లాడడు. 'ఎవరు ఏది చెబుతూఉన్నా విను. కాని, ఎవరికీ నీ అభిప్రాయాన్ని తెలియజేయకు' అని పొలోనియస్ తన కొడుకు లియార్జస్‌కి ఇచ్చిన సలహాని అతడు అనుసరిస్తూ ఉంటాడు. ఎవరికీ ఏవిధమైన సహాయమూ చేయడు. అతనివల్ల ఎవరికీ ఏ హానీ కలగదు. తాను ఒకప్పుడు గుమాస్తాగా ఉండినవిషయాన్ని విస్మరించిన ధీశాలి. గుమాస్తా తన చేతి కీలుబొమ్మ అనుకుంటాడు. నియమానుసారంగా పని జరిగిపోతూ ఉండవలసిందే. మెషీనుచక్రాలలాగ గుమాస్తాలు పనిచేస్తూ ఉండవలసిందే. విసుగూ విరామం అంటూ ఎంఛకూడదు, తలవకూడదు. పని జరగపోతే ఆదివారంకూడా రావలసిందే. ఆ ఆదివారంనాడైనా పొద్దున్న పదిన్నర గంటల నుండి సాయంత్రం అయిదు గంటలవరకూ పని చేయవలసిందే, ఆలస్యంగా వెళ్ళడంకాని త్వరగా వెళ్ళిపోవడంకాని చేయకూడని పనులు. ఇంతకీ ఎందుకు. ఓ చిన్నసంగతి చెబుతా వినండి. మొన్న కొంతమంది గుమాస్తాలు, బహుశః గోడ గడియారం ఫాస్టుగా పోవడంవల్ల, పది

అది మన వ్యక్తి మేడమీదఉన్న తన గదిలో నుండి చూశాడు. ఆ మరుచటిరోజే ఆ సెక్షను సూపరింటెండెంటుని పిలిచి నానా చివాట్లూపెట్టి, 'సెక్షను ప్రతిరోజూ, ఆదివారంతోసహా, పదిన్నరనుండి ఆరున్నరవరకూ పనిచేయాలి. పని పూర్తిఅయ్యేవరకూ ఆ విధంగా పనిచేయవలసినదే' అని ఆ సూపరింటెండెంటుచేత రాయించి తాను సంతకంపెట్టి ఆ ఆర్డరుని సెక్షనుకి పంపించాడు.

అప్పుడప్పుడు గుర్రపు పందేలలోకూడా పాల్గొంటూ ఉంటాడు అయినా అందులో ఇతరులలాగ నష్టపోడు. అయిదు రూపాయలు ఖర్చుపెడితే పది రూపాయలు వచ్చేలాగచూస్తూ ఉంటాడు. ఆఫీసరు కాకపూర్వము తాను అప్పుడప్పుడు గిండీకి వెళ్లుతూ ఉండినా, ఆఫీసరు కాగానే తాను వెళ్ళడం మానేసి, తనకిబదులుగా ఒక గుమాస్తాని రహస్యంగా ఏదోవంకమీద ప్రతి శనివారమూ పంపిస్తూ ఉంటాడు. అతనికి బుర్రకి తగినమూలుగే ఉన్నదని చెప్పవచ్చును. కొంతమందికి బుర్ర ఎంత పెద్దదిగా ఉంటే మూలుగు అంత చిన్నదిగా ఉంటుంది, అయినా మన మహానుభావుడికిమాత్రం పెద్ద బుర్రా, ఆ బుర్రకి తగినట్లు పెద్ద మూలుగూ ఉందని తప్పకుండా చెప్పాలి. ఏ విషయాన్నైనా ఇట్టే తెమల్చేడు. ఆయన సంతకానికి పంపిన పేపర్లు తిరిగి సెక్షనుకి రాడానికి కొన్నినెలలు పడుతుంది అంటే మీరు ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు లోపలికి పంపించిన పేపరుల్ని ఆత్మకతకి తగినట్లుగా బెంచీలమీద సరుదుతాడు. సాధారణ పేపరులు చివరి బెంచీమీదా, కొంచెం ముఖ్యమైనవి అంతకుముందు బెంచీమీదా, ముఖ్యమైనవి ఇంకా ముందుగా, చాలా ముఖ్యమైనవి మొట్టమొదటి బెంచీమీద అమర్చి ఉంచుకుంటాడు.

ఇది. తాను సంతకంపెట్టడానికి కొన్ని దినాలూ, నెలలూ తీసుకున్నా, అదే పేపరుని గుమాస్తా మాత్రం కొన్ని నిమిషాలలో డిస్పోజు చెయ్యాలి. ఇంతకీ అతడు ఆఫీసరు, గుమాస్తాలు గులాములు! చేసేదంతా గుమాస్తా, సంతకంపెట్టి గౌరవం సంపాదించేవాడు ఆఫీసరు! ఇదీ అనాది నుండీ ఆంగ్లపాలననుండి మనం నేర్చుకున్న విధానం.

ఇంట్లో ఉండేది ముగ్గురు వ్యక్తులు తాను, భార్య, కొడుకు. కొడుకు కాలేజీలో చదువుకుంటున్నాడు. సంపాదన అథవా నెలకి ఎనిమిది వందలన్నా ఉంటుంది అంత సంపాయించినా మామూలు గుమాస్తాలాగ బస్సులోనే ప్రయాణం చేస్తాడు. అథవా ఇతర ఆఫీసరుల్లాగ రిక్షా అయినా పెట్టుకోడు. ఎంత సంపాదించినా అనుభవించడానికి పెట్టిపెట్టాలి రోజూ పది రూపాయలకన్నా చిల్లర మార్చుకుంటాడు. అతని పెట్టె తెరిచిచూస్తే అందులో కానులదగ్గరనుండి రూపాయలవరకూ రకరకాలైన నాణెములు ఎన్నో కనబడతవి. ఏ వస్తువుని కొన్నా దాని వెలకి సరిపడే చిల్లరని ఇచ్చేస్తూ ఉంటాడు.

కాఫీ హోటలుకి వెళ్ళడు. బ్రాహ్మణుడు తీసుకువచ్చిన నీళ్ళనే తాగుతాడు. ఆఫీసు గదిని ప్రవేశించగనే తన కోటుబొత్తాల్ని విప్పేలి, మెడ వరకూ బొత్తాలుండే కోటులెండి, పంకాకింద ఉన్న తన కుర్చీలో జార్లాబడి మేజామీదికి రెండు కాళ్ళూ బార్లచాపుకొడు. నింపాదిగా ఒక్కొక్క పేపరునీ చూస్తాడు. ఆలోచన తీవ్రత నందడానికి తన గుండుని తడుముకుంటాడు. గుమాస్తాలు, సూపరింటెండెంట్లూ ఏవేవో చెబుతూఉంటే ఉఁ ఉఁ అంటూ ఉంటూ ఉంటాడేకాని ఏమీ తేల్చడు. అయినా లోలోన అతని బుర్ర గాఢంగానే ఆలోచిస్తూ ఉంటుంది. ఎవరికైనా సెలవు ఇవ్వాలంటే అతనికి చాలా కష్టం. ఊరుకి వెళ్ళాలని సెలవడిగితే, ఊరు దూరాన్నిబట్టి వెళ్లేకాలం నిర్ణయించి ఇన్నిరోజుల సెలవే ఇస్తానంటాడు.

ఇంకా చెప్పాలంటే ఎన్నోఉన్నాయి. మొత్తంమీద అతడు ఒక ఆఫీసరు!

(కథావస్తువు కేవలం కల్పితం)





కేసరికుటీరం, లిమిటెడ్.,

మద్రాసు, 14.

ఒరిస్సా, నైజాము డొమినియన్లు, ఆంధ్రజిల్లాలు, తమిళనాడులకు ఏజెంట్లు:—

సీతారామా జనరల్ స్టోర్సు.

బరంపురం-సికంద్రాబాదు-బెజవాడ-మధుర.